# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు



**IR -20 విత్తనాలు**

కేడి లేనివి, బాగుగా ఎండ బెట్టినవి, నూటికి నూరుపాళ్లు మొలక వచ్చు విత్తనాలు వున్నవి.

వివరాలకు

ఏటూరు (మోడెం) రమణారెడ్డి
ముంగమూరు P.O.,
కొగోలు మండలం, నెల్లూరు జిల్లా




సమస్యలు యమపాశాలై మెడకు చుట్టుకుంటున్నా కోట్లవారి...

# మాటలు కోటలు దాటుతున్నాయి!

కొత్త ముఖ్యమంత్రి పాతబడి పోయారు. పదిహేను రోజుల క్రిందట సంచలనాత్మకంగా కన్పించిన రాజకీయ పరిణామాలు అప్పుడే ప్రజల స్మృతి పథంలో మరుగున పడిపోయాయి. కాలం ఎంత స్పీడుగా పరుగులు పెడుతున్నదో దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు. విజయభాస్కరరెడ్డి ఇంకా ప్రభుత్వ వ్యవహారాలపై అవగాహనకు తెచ్చుకోవడానికి సమయం వెచ్చిస్తున్నారు. అధికార్లతో సమావేశాలు నిరంతరాయంగా జరుగుతున్నాయి. ఒక్కొక్క శాఖను విడివిడిగా సమీక్షిస్తున్నా రాయన. ఉన్నతాధికారుల బదలీలూ తన కనుకూలంగా చేస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ హెచ్.కె.బాబు బదలీ వీటిలో ప్రధానమైనది. జనార్దనరెడ్డి పదవీ కాలంలో అత్యంత పలుకుబడి కల్గిన అధికారిగా గుర్తింపు పొందిన బాబును, విజయభాస్కరరెడ్డి వచ్చీరాగానే అప్రధాన శాఖలో, అదీ పని, ఫైళ్లు లేని ప్రత్యేకాధికారిగా బదలీ చేయడం అందర్నీ ఆశ్చర్య పరచింది. తనపనితీరు ఎట్లావుంటుందో శాంపిల్ చూపడానికి బాబును వాడుకున్నాడా అన్పించింది.

## ఢిల్లీ క్యాబినెట్‌లో జనార్ధనరెడ్డికి ఛాన్సు?

ఆయన పని తీరు సంగతి అప్పుడే చెప్పలేము కాని.మాటల ధోరణి మాత్రం కోటలు దాటుతున్నది. చాలా ఉదారంగా మాట్లాడేస్తున్నారు; వాగ్దానాలు కురిపించేస్తున్నారు. పదవీ ప్రమాణ స్వీకారం ముందే నబ్బిడీ బియ్యం పథకంపై చేసిన ప్రకటన తెలిసిందే! ఆదిప్పుడు గొంతులో పచ్చి వెలక్కాయ మాదిరి ఇరుక్కొని వుంది. బొంబాయి హై నుంచి గ్యాస్ పైపు లైను వంటి పథకాల విషయంలోనూ విజయభాస్కర రెడ్డి వెనుకాముందు చూడకుండా వాగ్దానాలు కురిపించేస్తున్నారు. ఒక్క సారాయి ఉద్యమం విషయంలోనే ఆయన ప్రకటనలు జాగ్రత్తగా వుంటున్నాయి. నిష్కళంకమైన, నిజాయితీతో కూడిన పరిపాలన అందిస్తానని పదే పదే ప్రకటిస్తున్నారు. మంత్రులకూ అదే చెప్తున్నారు. అవినీతి జోలికి పోతే ఖబడ్దార్ అని హెచ్చరిస్తున్నారు.

ఇంకొక ప్రక్క ఆయన్ను సారాయి ఉద్యమం, ఎన్టీఆర్ పర్యటనా ప్రహసనాలు, నక్సలైట్ల విజృంభణ వంటి సమస్యలు చీకాకు పరుస్తున్నాయి. నిద్ర కరువు చేస్తున్నాయి. నక్సలైట్లు మరీ పబ్లిక్‌గా, జంటనగరాలలో, జనం రద్దీగా తిరిగే ప్రదేశంలో, అదీ మాజీ ముఖ్యమంత్రికి చెందిన బార్‌ను తగులబెట్టి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కరీంనగర్, అనంతపూర్‌లలోనూ పట్టపగలు హత్యలు చేశారు. జనార్దనరెడ్డి కఠిన నిర్ణయాల వల్ల చెల్లాచెదరైనట్లు కన్పించిన నక్సలైట్లు కొత్త ప్రభుత్వం ఏర్పడగానే ఒక పథకం ప్రకారం తమ కార్యక్రమాలు ఉధృతం చేయడం విశేషం.

ఎన్టీఆర్ సారాయి పర్యటనలు విజయభాస్కర రెడ్డికి రాజకీయ ఛాలెంజ్‌గా పరిణమిస్తున్నాయి. 1982 లో తన చేతుల మీదుగా ఎన్టీఆర్‌కు అధికారం అప్పచెప్పారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ అదే ఎన్టీఆర్‌ను అదే రూపంలో ఎదుర్కోవలసి రావడం కాకతాళీయమే అయినా, అది చిన్న సమస్య కాదు. రెండు నెలల క్రితం వరకు భవిష్యతే కన్పించక, దిగులు మర్చిపోవడానికి సినిమా షూటింగ్‌లలో నిమగ్నమై వుండిన ఎన్టీఆర్‌కు, విజయభాస్కర రెడ్డి ముఖ్యమంత్రి కాగానే అశలు రేకెత్తి, ఊతం చిక్కడం నిజంగా విచిత్రం.

సారాయి ఉద్యమం సైతం ఆషామాషీ సమస్య కాదు. ఉద్యమం


దీపావళి శుభాకాంక్షలు

రియల్ ఎస్టేట్స్
అన్న మాటకు అర్థాలే మారుతున్న
ఈ రోజుల్లో
మా పై ఎంతో నమ్మకముంచి మా సభ్యులుగా
చేరిన వారికి, చేరుతున్న వారికి అనుకున్న
లక్ష్యాన్ని చేరుకుంటూ అతి త్వరలో

ప్రథమ "డ్రా"

జరుపుకోబోతున్నామని సవినయంగా
తెలియజేస్తున్నాము.

నమ్మకానికి మరో పేరు మన నిర్మల
చెప్పింది తప్పక చేస్తుంది మీ నిర్మల

నిర్మల
రియల్ ఎస్టేట్స్
ముత్తుకూరు రోడ్డు . నెల్లూరు

నిర్మల కాఫీ వర్క్సు మిద్దె పైన, ట్రంక్ రోడ్, నెల్లూరు
ఫోన్సు :- 22188 , 29677

# జిల్లా ఎమ్మెల్యేలలో కట్టుబాటు నిలుస్తుందా?

జనార్దనరెడ్డి పదవీ పరిత్యాగం జిల్లా రాజకీయాలలో ఒక తెలియని శూన్యాన్ని సృష్టిస్తున్నది. ఇంటికి పెద్ద దిక్కుగా వున్న వారు హఠాత్తుగా దాటుకుంటే ఆ ఇల్లింత అయోమయంలో పడిపోతుందో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి సైతం అట్లే వుందిప్పుడు.

దాదాపు ఒకటిన్నర దశాబ్దం నుంచి జిల్లాలో కాంగ్రెస్ రాజకీయాలు జనార్దనరెడ్డి చుట్టే తిరిగాయి. 1978 ఎన్నికల నాటి నుంచి అగ్రనాయకత్వం ఆయనదే! మధ్యలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనంవెంకటరెడ్డి వంటి సీనియర్లు పార్టీలో చేరినా, ఆనం సంజీవరెడ్డి, రాజమోహనరెడ్డి వంటి వారు సమాంతర నాయకత్వానికి ప్రయత్నించినా ఎట్లా వచ్చినవారు, అట్లానే తెరమరుగైనారు తప్ప, పార్టీపై పట్టు పొందలేక పోయారు; జనార్దనరెడ్డి నాయకత్వానికి గండి కొట్టలేక పోయారు. ముఖ్యమంత్రిత్వం వచ్చిన తర్వాత అయితే, ఏ ఒక్కరూ ఆయన్ను వ్యతిరేకించ లేదు. మనసులో అసంతృప్తులు, ఆశలు వుండినాయో లేదో మనకు తెలియదు కానీ- బయటకు మాత్రం గీత దాటలేదు. వాకిటముందు దిష్టిబొమ్మవలె నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డిని మినహాయిస్తే, కాంగ్రెస్ కుటుంబం సమైక్యంగా, పటిష్టంగా వుండిందింత కాలం!

వున్నట్లుండి రాజకీయం మారిపోయింది. 94 ఎన్నికలవరకు గోడకు కొట్టిన చీలవలె స్థిరంగా వుండి పోతుందనుకున్న ముఖ్యమంత్రిత్వం క్షణంలో మాయమైపోయింది. ఈ పరిస్థితులలోనూ జిల్లాలో కాంగ్రెస్ వాదులు ఏకసూత్ర బంధంతో ముడివేసుకొని వుంటారా, లేదా అన్నది కాలం చెప్పవలసిన అంశం.

**జనార్దనరెడ్డి పదవీ పరిత్యాగం ఎమ్మెల్యేలలో ఆశలు పెంచింది; కొత్త పరిస్థితుల్లో ఎవరి దారి వారు వెతుక్కోను ప్రయత్నిస్తారా? మరి కొంత కాలం వేచి చూస్తారా?**

జిల్లాలోని ముప్పాతిక భాగం మంది ఎమ్మెల్యేలకు మంత్రులు కావాలని కోరిక వుంది. కాని ఇంతకాలం నోరు మెదిపి, ఆశ బయట పెట్టుకోలేక పోయారు. జనార్దనరెడ్డి దిగిన క్షణం నుంచి వారిలో ఆరాటం పెరిగిపోతూంది. సివి శేషారెడ్డి వంటివారు ఎంత కోరిక కొట్టుక లాడుతున్నా, స్వతంత్రించి ప్రయత్నం చేయలేరు; కాని ఇతరుల సంగతి?

విజయభాస్కర రెడ్డితో తనకున్న పూర్వపరిచయం పదవి రూపంలో ఫలించగలదని కావలి యానాదిరెడ్డి గారు గట్టినమ్మకంతో వుండినారు. ఆ ఆశ అడియాసే అయింది. డాక్టర్ సుందరరామిరెడ్డిగారు, ముందు జాగ్రత్త పడి, గడువుకు ముందే జనార్దనరెడ్డిని బలవంతపెట్టి, ఎస్.ఎఫ్.సి ఛైర్మన్ గిరికి మరి రెండేళ్లు ఆయువు పోసుకున్నా- మంత్రిత్వంలోని మజా అనుభవించడానికి మహా ఉబలాటపడ్డారు. ఆనం సంజీవరెడ్డిని ఇల్లిల్లు త్రిప్పారు. కాని కాళ్లరగడం తప్ప, కార్యం నెరవేరలేదు. వెంకటరత్నం నాయుడు గారు సీనియర్‌మోస్టు శాసన సభ్యుడు. కాని ఈనాటికీ కార్పొరేషన్ పదవి కూడా చేతి

కొరవ 10 పేజీలో

## పినాకిని తీరం

### ఒక రాజకీయ నీతి సూత్రం

ఒక రాజకీయ నీతి సూత్రాన్ని ఒక మిత్రుడు మొన్న నాకు తెలియజెప్పారు. జనార్దనరెడ్డి చేజేతుల పెద్ద పదవిని జారవిడుచుకున్నాడనే నా వ్యాఖ్యను ప్రస్తావించి చెప్పిన సూత్రం అది. రాజకీయాలలో పోస్టు మార్టం పనికిరాదు. జరిగిపోయిందాన్ని గూర్చి విచారించకుండా ముందుకు పోయేందుకు మార్గాల న్వేషించడమే నిజమైన రాజకీయవాది లక్షణం; అసలు సిసలు రాజనీతి జ్ఞత - అన్నారు ఆ మిత్రుడు. 'చాణక్యుని రాజనీతి పాఠాల్లో వుందో లేదో తెలియదు గాని, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు మాత్రం ఆ సూత్రాన్ని అక్షరాలా అనుసరించి, పదవులు పోయినా చింత పడక, నిర్వీర్యులు కాక, ద్విగుణీకృతోత్సాహంతో ప్రజలలోకి దూరి జనప్రియులు కాగలిగారు, పైకి రాగలిగారు. వారితత్వాన్ని వంట పట్టించుకొని ముఖ్యమంత్రిత్వం నుండి వైదలగవలసి వచ్చినా జనార్దనరెడ్డి నిండుకుండలా నిశ్చింతగా నిబ్బరంగా మామూలుగా వుండగలుగుతున్నాడు.

బయటకు గంభీరంగా వున్నా రాష్ట్రానికి పాదుషా లాంటి పదవి పోతే ఎవరికైనా మనసులో నైనా విచారం లేకుండా వుంటుందా? ఆ ప్రాభవం, ఆ పలుకుబడి, ఆ వెలుగు ఆ పదవి పోయిన తర్వాత ఎక్కడ నుండి వస్తాయి? రాష్ట్ర పరిధిలో మాటే వేదంగా చెలామణి అయ్యే మరొక పదవి ఏముంది - మళ్లీ ముఖ్యమంత్రి కాగలిగితే తప్ప? కేంద్రంలో నైనా ప్రధానిత్వం తప్ప దీనికి ఏది సాటి? అటువంటి అమూల్యమైన పదవి పోతే మామూలు మనిషి అయితే కొంత కాలం పాటైనా ఇంటి గుమ్మందాటి బయటకు రాలేడు. జనార్దనరెడ్డి తద్భిన్నంగా జనంలోకి బయలుదేరాడంటె అతని ఆత్మవిశ్వాసం అసాధారణమైనదే.

రాజకీయాలలో పోస్టుమార్టం పనికిరాదు అనే సూత్రం జనార్దనరెడ్డికి వర్తిస్తుందా? ఆయన పిరికి వాడు కాదు; అత్యంత ధైర్యశాలి; ఆయనకు ముందు చూపు తప్ప వెనుక చూపు వుండదు. తన అవసరా నవసరాల కనుగుణంగా వ్యవహరించడం తన వున్నతికి ఏ మెట్టుగట్టిదైతే దానిమీద కాలూని పైకి ఎక్కడం, పాతదాన్ని కాలితో ప్రక్కకు నెట్టివేస్తూరావడం.... ఈ మార్గం అనుసరించబట్టే ఆయన తన లక్ష్యాన్ని చేరుకోగలిగాడా? తన మార్గంలో వున్న అడ్డంకులను వెనుకముందు చూడకుండా తొలగించుకుంటూ, ఎప్పటి కెయ్యది ప్రస్తుతమనే శతకకారుని సలహాను పాటిస్తూ, తెంపుగా తెగువుగా వ్యవహరిస్తూ ముందుకు దూసుకపోగలుగ బట్టే జాతీయ స్థాయికి ఎదగ గలిగాడా? విలువలు విశ్వాసాలు, నీతులు నిబంధనలు చింతకాయలంటూ వాటిని

కొరవ 10 పేజీలో

## పంచమ వర్ధంతి

**డా. పి. శ్రీనివాసులు రెడ్డి గారు**

చిన్నపిల్లల డాక్టర్ Paediatrition



నీతో వెన్నెలను తీసుకపోయావు
మాకు చీకటి మిగిల్చావు
నీతో వసంతాన్ని తీసుకపోయావు
మాకు శిశిరం మిగిల్చావు
విషాదపు మేఘాలు
మా మనసుల్ని ఆక్రమించాయి
నీవు వెదజల్లిన
స్నేహార్ద్ర సౌరభాల్ని
అనుదినమూ ఆస్వాదిస్తూ
నీ స్మృతుల నక్షత్రాల్ని
మా గుండెల్లో దాచుకుంటాం

జననం : 26.4.1943
మరణం : 23.10.1987

ఆర్ద్ర హృదయాలతో
— కుటుంబ సభ్యులు

సారాయి ఉద్యమం పేరుతో అరాచకం పెచ్చరిల్లిపోతున్నది!

# నిషేధం విధించి చూస్తే తప్పేమి?

రాజకీయ వాదుల పుణ్యమా అని సారాయి ఉద్యమ లక్ష్యం త్రాగుడు మాన్పడంగా కాకుండా, ప్రొహిబిషన్ పెట్టించడంగా మారిపోయింది. దాదాపు ఏడాది పైనుంచి ఒక పథకం ప్రకారం చాపక్రింద నీరువలె ఉద్యమంలోకి వ్యాపించి, నాయకత్వం చేజిక్కించుకున్న, సిపిఎం పార్టీ, తెలుగుదేశం ఎన్టీఆర్ ధాటికి నిలువలేక వెనుక బడిపోతున్న. గజకర్ణ గోకర్ణ టక్కుటమార విద్యలలో ఆరితేరిన ఎన్టీఆర్ ప్రచార శైలి ముందు వారి అనుభవమంతా 'ఆరిన కుంపటి విధాన' నిరుపయోగమైపోయింది. ఇప్పుడు సారాయి ఉద్యమమంటే తెలుగు దేశం సొత్తు క్రింద లెక్క. నెల క్రితం వరకు ఈ ఉద్యమమంటే ఏమిటో ఎన్టీఆర్‌కు తెలియదు. అసెంబ్లీలో చర్చ జరిగేటప్పుడు కూడా ఏమాత్రం ఆసక్తి చూపలేదు. కాంగ్రెస్ వాదులైన జెకెరెడ్డి వంటివారు మాట్లాడారు తప్ప, తెలుగు దేశమాయులెవరూ పెద్దగా పట్టించుకోలేదు. అటువంటిది ఇప్పుడు ఈ ఉద్యమం కోసం ప్రాణాలిచ్చేస్తానని ప్రగల్భాలు పలుకుతూ వూరూరు తిరుగుతున్నారు ఎన్టీఆర్. ఆడవారి ఓట్లు కొల్లగొట్టడానికి ఇదే మంచి అదనని అర్థమైన తర్వాత ఆయనకు క్షణం కాలునిలవడం లేదు. ఉద్యమం పట్ల నిజమైన సానుభూతితో, ఆర్తితో, ఆవేదనతో ముందుకు వచ్చిన వావిలాల గోపాలకృష్ణయ్య వంటి గాంధేయవాదులు ఈ నూతన పరిణామం చూసి విరక్తితో స్వచ్ఛందంగా దూరమైపోయే పరిస్థితి కల్పించారు ఎన్టీఆర్. ఫలితం - ఉద్యమం పెడదారి పట్టడం.

ఎన్టీఆర్ గారికి కావలసింది ప్రజలు త్రాగుడు మానడం కాదు- ఆ పేరుతో తనకు ప్రచారం రావడం. అందుకే ఆయన ప్రొహిబిషన్‌పై పట్టుబడుతున్నారు. సిపిఎం వంటి ప్రతిపక్షాలూ ఆయనతో గొంతు కలుపుతున్నాయి. ప్రొహిబిషన్ పెడితే వచ్చే సమస్యలేమిటో ఎన్టీఆర్‌కు తెలిసి వుండకపోవచ్చు; అప్పుడాయన సినిమా ప్రపంచంలో మునిగితేలుతుండినాడు. కాని సిపిఎం నాయకులకు తెలుసు. తెలిసీ వారేమీ మాట్లాడడం లేదు. ఈ డిమాండ్ పుణ్యమా అని త్రాగుడు గురించి ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమం మరుగున పడిపోయింది. ఉద్యమాన్ని బ్రతికించుకోవడం కోసం సారాయి గోడౌన్లపైన, ఎక్సైజ్ కార్యాలయాలపైన దాడులు మాత్రం చేయిస్తున్నారు. ఆఫీసుల్లోకి దూరి తగులబెడుతున్నారు. అధికార్లకు దేహశుద్ధి చేస్తున్నారు. ఇవన్నీ అరాచకాన్ని ప్రేరేపించే చర్యలు. సారాయి పొట్లాలు, అంగళ్లు తగులబెట్టినంత మాత్రాన త్రాగుడు తగ్గుతుందా? తెలంగాణాలో పీపుల్స్‌వార్ నక్సలైట్లునికాస కార్యకర్తలు ఇంతకంటే అరాచకంగా అంగళ్లుతగుల పెట్టారు. కొత్తగూడెం, రామగుండం ప్రాంతాలలో బ్రాందీ షాపులతో సహా మూయించారు. అంగడి తెరిచిన వారి కాళ్లు, చేతులు నరికారు. కొందర్ని చంపారు. కాని ఆ ప్రాంతంలో 10 శాతం

> ఉద్యమం ఉధృతమైనా త్రాగుడు తగ్గడం లేదు
> నాయకులకు కావలసింది సారాయి మానడం కానే కాదు — రాజకీయ ప్రచారం!

కూడా త్రాగుడు తగ్గలేదు. దౌర్జన్యంతో, దుర్మార్గంతో సమసిపోయే సమస్య కాదు త్రాగుడు వ్యసనం. మానసికమైన బలహీనతలతో ముడిపడిన సాంఘిక సమస్య ఇది. చైతన్యంతో, విద్యావ్యాప్తితో, ఓర్పుతో తప్ప విజయం సాధించ లేని వ్యసనం ఇది. ఎన్టీఆర్ వంటి ఉద్రేక స్వభావి రెచ్చగొట్టే ప్రసంగాలతో ఉద్యమం నడపజూస్తే ఫలితం దారుణంగా వుంటుంది.

జిల్లాలో ఉద్యమం పెడదారి పట్టిన ఫలితం ఇప్పుడే స్పష్టంగా కన్పడుతుంది. గ్రామాలలో త్రాగుడు యథాప్రకారం మొదలైపోయింది. ఇతర జిల్లాలనుంచి సారాయి పొట్లాలు స్వేచ్ఛగా వస్తున్నాయి. ఇదివరకు నెల్లూరు జిల్లానుంచి మద్రాసుకు స్మగ్లింగ్ జరిగేది; ఇప్పుడు నెల్లూరు జిల్లాలోనే స్మగ్లింగ్ సారా వ్యాపారం జోరుగా సాగుతూంది. ఎక్సైజ్ అధికారులతోపాటు, రెవిన్యూ అధికారులు కూడా కాపుడు సారా, దొంగసారా, స్మగ్లింగ్ వ్యాపారులపై దాడులు చేస్తున్నారు. కాని, విస్తృతమైన సారా సామ్రాజ్యాల ముందు వీరి దాడులే పాటి? నెల్లూరు టౌన్‌లో సారాయి అమ్మకాలు జరిగే తీరుచూస్తే, దీన్ని ఆపడం ఎంత కష్టతరమో అర్థమౌతుంది. దర్గామిట్ట ప్రాంతంలో రోడ్డు ప్రక్కన చెట్లక్రింద నిలబడి, జేబుల్లోనే, చిన్న చిన్న స్టీలు గిన్నెలలోనే పొట్లాలు పెట్టుకొని అమ్ముతున్నారు. బడాకాంట్రాక్టర్లు ఈ స్టాండింగ్ వెండర్లకు పొట్లాలు సరఫరా చేస్తున్నారట. ఇదివరకు వార్డుకొక అంగడి వుండేది, ఇప్పుడు వీధికొక కౌంటర్ అయిపోయింది. రేటు కూడా అపరిమితం. ఎవరిష్టం వచ్చిన రేటుకు వారు అమ్ముతున్నారు. వేలం పాటలు జరిగితే

కొరవ 7 పేజీలో


గొప్పతగ్గింపు ఈ అవకాశాన్ని జారవిడువకండి!

సిల్వర్‌ప్యాలెస్

గోల్డ్ & డైమండ్ జ్యూయలరి

13/61, ఆచారి వీధి, నెల్లూరు - Ph: 23537, 25631.

మా నూతన షోరూం పునఃప్రారంభ శుభసంధర్భమున అక్టోబర్ 26,27,28 తేదిలలో బంగారు నగల అమ్మకంపై

తరుగులేదు - కూలిలేదు

అదే విధంగా "గోల్డ్ కార్డ్ స్కీమ్" ద్వారా సులభ వాయిదాలలో బంగారు నగలు పొందండి.

| స్కీమ్ | నెలసరి చెల్లింపు | మొత్తం నెలలు | మొత్తం చెల్లింపు | 13వ నెలలో మీరు పొందు బంగారు నగల విలువ |
|---|---|---|---|---|
| A | Rs 250/- | 12 | Rs 3,000/- | Rs 3,300/- |
| B | Rs 500/- | 12 | Rs 6,000/- | Rs 6,600/- |
| C | Rs 1000/- | 12 | Rs 12,000/- | Rs 13,200/- |

12వ నెల తరువాత పై విలువలో మీరు కోరిన నగలు పొందవచ్చును స్కీము ప్రారంభం ది. 26-10-92

MAHESH


## పెండ్లిండ్లు

సుందర భవన్ హోటల్ యజమానిగా సరదాగా, స్నేహపాత్రంగా వుండి, పరిచితులందరి హృదయాలలో నిలచిపోయిన స్వర్గీయ గర్గం సుందరరామరెడ్డి మనుమరాలు, గర్గం మధుసూదన రెడ్డి కుమార్తె సుప్రజ; విరుపూరు - గువ్వల వెంకట రామరెడ్డి గారి కుమారుడు, ఎపిఎస్ఎఫ్‌సి వుద్యోగి పద్మశేఖర రెడ్డి బి.కాం.,బి.ఎల్. వివాహం అక్టోబరు 7 తేది ఇందిరాభవన్‌లో -

* * *

ప్రస్తుతం నెల్లూరు వాసి శ్రీ వేగూరు సురేంద్ర ఇద్దరు కుమారులు -

సుభాష్‌కు; తిరుపతి సాహితీ వేత్త శ్రీ సముద్రాల లక్ష్మయ్య కుమార్తె అరుంధతితో 8 తేది ఒంగోలులో -

మనోజ్‌కుమార్‌కు, తిరుపతి - శ్రీ మండవ రామమూర్తి కుమార్తె సుజాతతో 11 తేది తిరువానూరులో-

* * *

నెల్లూరు పోలీస్ ఎస్.ఐ.గా పనిచేసిపోయిన శ్రీ మాపూరు కాళికా ప్రసాదరెడ్డి పుత్రిక ఉమామహేశ్వరి; చేపినాపి - శ్రీ పాపకన్ను బలరామరెడ్డి పుత్రుడు ప్రభాకర రెడ్డి పరిణయం 8 తేది నెల్లూరు టి.టి.డి.లో-

ఎస్.ఐ.గారి పెండ్లి పత్రిక "శ్రీ రామపత్ని" మొదలు "శతభిషా నక్షత్ర తులాలగ్నం" వరకు పరమ సాంప్రదాయకంగా వుంది. లేనిదంతా - "మీరు సకుటుంబ సపరి వారంగా విచ్చేసి, వధూవరుల నాశీర్వదించి, నా ఆతిథ్యం స్వీకరించి మమ్ము ధన్యులు చేసి పోవలసిందిగా ప్రార్థిస్తున్నాను" -అన్నదొకటే కొరత!

* * *

బొంబాయి రిజర్వు బ్యాంకులో పనిచేస్తున్న నెల్లూరీయుడు, స్వస్థలాన్ని, స్వజనాన్ని మరువని వుత్సాహి శ్రీ కె. శ్రీనివాసులు కుమార్తె సత్యజ్యోతిర్మయి బి.కాం., నెల్లూరు - శ్రీ బి. గోపాలకృష్ణయ్య కుమారుడు, బొంబాయి టి.సి.ఎస్. లిమిటెడ్‌లో ఇంజనీరుగా పనిచేస్తున్న బి.ఎన్. ప్రసాద్, ఎం.టెక్. పరిణయం 8 తేది నెల్లూరు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాలులో-

* * *

నెల్లూరు రజకవీధి - వుద్యోగం చిన్నదైనా దానికి గౌరవం కలిగేటట్లు

కొరవ 7 పేజీలో

# అసభ్యపు డైలాగ్ పలకనన్న వాణిశ్రీ

ఆ రోజుల్లో... చలన చిత్ర స్వర్ణయుగంలో అక్కినేని, ఎన్టీఆర్ వంటి అగ్రనాయకుల సరసన ఎన్నో క్లిష్టమైన పాత్రలను తన అభినయ చాతుర్యంతో పోషించిన వాణిశ్రీ ని బుక్ చేయడానికి ఇటీవల ఎందరో నిర్మాతలు ఆమె ఇంటి చుట్టూ తిరుగుతున్నారు. కాని, చక్కని కథ, అందులో తన పాత్ర ఉదాత్తంగా ఉంటేగాని ఆమె అంగీకరించడం లేదు. ఇటీవల ఒక చిత్రంలో ఆమె చేత ద్వంద్వార్థాల డైలాగ్‌ను పలికించడానికి ఒక దర్శకుడు ప్రయత్నిస్తే ఆమె సుతరామూ ఒప్పుకోలేదు. అలాంటి చెత్త డైలాగ్‌ను ససేమిరా పలకనంది. ఈనాటి చిత్రాల్లో భారతీయ స్త్రీత్వం తెరమీద కనుమరుగవుతోంది. కథానాయిక అనే పదంలో ఉన్న ఉదాత్తత, ఉత్తేజం, ఆదర్శం మృగ్యమవుతున్నాయి. గ్లామర్, కమర్షియల్ అనే ముసుగులలో హీరోయిన్‌ను సెక్స్ సింబల్‌గా చూపిస్తున్నారు. అందుకు తగ్గట్టు ఇప్పటి తారలు తాము, తమ అంగాంగాలు చూపిస్తేనే హీరోయిన్‌గా తారాపథాన్ని అందుకోలేమనే భ్రాంతితో సిద్ధపడుతున్నారు. వాణిశ్రీ వంటి సీనియర్ తారల నుంచి ఇప్పటి తారలు నేర్చుకోవలసింది ఎంతో ఉంది.

## నగ్మాకు కూడా 12లక్షలా?

హిందీ చిత్రాలలో రెండు రెండున్నర లక్షలకు మించి పారితోషికం పొందని నగ్మా నటించిన తెలుగు చిత్రాలు 3 విడుదలయ్యాయి; మూడు నిర్మాణంలో ఉన్నాయి. "ఘరానామొగుడు" చిత్రానికి ఈమె పారితోషికం 5 లక్షలు అయితే, ఇటీవల కొత్త తెలుగు చిత్రాలకు 12 లక్షలు డిమాండ్ చేస్తోందట. తెలుగు నిర్మాతలు అంగీకరిస్తున్నారు కూడా. చిత్ర నిర్మాణ వ్యయం పెరిగి పోతోందని మరో వంక గగ్గోలు పెట్టడం ఎందుకు?

> అందరు తారలూ ఈ ఆదర్శం పాటిస్తే తెలుగు సినిమాలు ఈ గతి పట్టాయా?

## ఎలుకలతో చిత్రం

పాములు, ఏనుగులు, పొట్టేళ్లు, కుక్కలు వగైరా మూగజీవులతో సినిమాలు తీసి, ఆంధ్ర దేశం పైకి వదిలడం తమిళుల గొప్పతనం. అలాంటి చిత్రాలను మన తెలుగు చిత్రాలకన్నామిన్నగా ఆదరించడం మనవారి కళాఔదార్యం. మా ఇంటి గణపతి అనే చిత్రంలో దక్షిణాఫ్రికా నుంచి తెప్పించిన ఒక తెల్ల ఎలుక ప్రధాన పాత్ర పోషిస్తుందట. నవంబర్ 1 న షూటింగ్ ప్రారంభమై, మదనపల్లి, హార్సిలీహిల్స్, పుంగనూరు పాలెస్‌లలో షూటింగ్ పూర్తవుతుంది. పతాక సన్నివేశాలలో 500 ఎలుకలు పాల్గొంటాయట. వీటితో పాటు సితార, వై.విజయ, విజయలలిత, జె.వి. సోమయాజులు, బ్రహ్మానందం మరి కొందరు తమిళ నటీనటులు పాత్రధారులు. దర్శకత్వం: వి. త్యాగరాజన్. ఇకముందు రోజులలో తేళ్లు, మంత్రగత్తెలతో చిత్రాలు తయారైనా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు.



దొంగపోలీస్ చిత్రంలో మోహన్‌బాబుతో మమతాకులకర్ణి

## నటీనటుల పారితోషికాలు

తల్లి పాత్రలు ధరించే నటీమణులు ఎందరో ఉండగా కొందరికి తమిళ నటి శ్రీవిద్యే కావాలి. ఆమెకు తెలుగు నిర్మాతలంటే నిర్లక్ష్యం. వాళ్లిచ్చే డబ్బు నా కుక్క ఖర్చులకు కూడా చాలదు అంటుందామె. చలన చిత్ర పరిశ్రమ మీద బ్రతికే వారికి ఆ పరిశ్రమ ఒక బంగారు గుడ్లు పెట్టే బాతువంటిది. ఒక సినిమా హిట్ అయిందనో, ఇతర తారలు రేటు పెంచారనో పోటాపోటీగా ప్రతి వారూ తమ రేటును పెంచుకపోతే కూర్చున్న చెట్టు కొమ్మను నరుక్కున్నట్టే అవుతుంది. ఏ చిత్రం ఎన్ని వారాలు ఆడితే ఎంత వసూలవుతుందనే అవగాహన కొందరికి బొత్తిగా లేదనే చెప్పాలి.

పిల్లకు గాని, చిన్న చిన్న సాంకేతిక నిపుణులకు గాని, అసలు తెలుగు చిత్ర పరిశ్రమకు గాని తక్కువ బడ్జెట్ చిత్రాలే ఆధారం. అది విస్మరించి అందరూ పారితోషికాలను పెంచుకుంటూ

కొరవ 11 పేజీలో


# ✣ సంస్మరణ



జననం:11.12.1948
మరణం: 22.10.1990

మా కుమారుడు

## దేవళ్ల ప్రభాకర రెడ్డి

పరమపదించి 22.10.92 తేదికి

రెండు సంవత్సరాలు నిండినవి.

### ద్వితీయ వర్థంతి

సందర్భంలో వారి ఆత్మకు

చిరశాంతిని కలుగజేయమని

భగవంతుని ప్రార్థిస్తున్నాము.

-దేవళ్ల రామచంద్రారెడ్డి
శకుంతలమ్మ

మోడేగుంట

# దేవుని సేవకు సిద్ధమౌతున్న వారికి శుభం కల్గాలని ఆశిస్తున్నాము!

## శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం

రంగనాయకుల పేట

(ఉదయం 9.08 గంటలకు)

## శ్రీ ఆరణి కందప్ప మేస్త్రి సత్రం

సంతపేట

(ఉదయం 11.30 గంటలకు)

## శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం

నవాబుపేట

(సాయంత్రం 6.30 గంటలకు)

నూతన ధర్మకర్తల మండలుల

## ప్రమాణ స్వీకారోత్సవం

ఇటీవలే ప్రమాణ స్వీకారం చేసిన

### శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం





ధర్మకర్తల మండలికి అభినందన సభ

(ఉదయం 11 గంటలకు)

1992అక్టోబరు 26 తేది జరుగుతుంది.

### శ్రీ జె.కె.రెడ్డి ఎంఎల్ఎ

అధ్యక్షత వహిస్తారు

### శ్రీ ఆనం వివేకానంద రెడ్డి

కన్వీనర్, సింహపురి సేవాసమితి

ముఖ్యఅతిథిగా పాల్గొంటారు

కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు పై కార్యక్రమాలకు విచ్చేసి విజయవంతం చేయప్రార్థన.

*- నెల్లూరు టౌన్ కాంగ్రెస్ కార్యకర్తలు.*

Edited. Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press. Nellore OFFSET Printing at Navagara Books (Pvt) Ltd.